క్లుప్తంగా

ఓవైపు ఉత్తమ అవార్డు.. మరో వైపు బదిలీ

దొర్నిపాడు: ఎన్నికల సమయంలో ఉత్తమ సేవలు అందించిన ఎస్ఐ బి.సురేష్ గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మరోవైపు నంద్యాల 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. దొర్నిపాడు ఎస్ఐగా పి.వెంకటేష్ నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈయన అన్నమయ్య జిల్లా పోలీస్ కంట్రోల్ రూం(పీసీఆర్)లో విధులు నిర్వహిస్తు బదిలీపై ఇక్కడికి రానున్నారు.

టూటౌన్ సీఐ బాధ్యతల స్వీకరణ


షేక్ ఇస్మాయిల్

బొమ్మలసత్రం: నంద్యాల టూటౌన్ సీఐగా షేక్ ఇస్మాయిల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న షేక్ ఇస్మాయిల్‌ను ఉన్నతాధికారులు టూటౌన్‌కు బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

శునకానికి అంత్యక్రియలు

నంద్యాల(వ్యవసాయం): పన్నెండు ఏళ్లుగా పెంచుకుంటున్న శునకానికి పట్టణానికి చెందిన డాక్టర్ అపర్ణ కుటుంబ సభ్యులు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అల్లారు ముద్దుగా పెంచుకున్నామని, వయో భారంతో మృతి చెందడంతో తమ వ్యవసాయ పొలంలో హిందూ సంప్రదాయ ప్రకారం ఖననం చేశామని యజమానులు తెలిపారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న బాలవెంకట్

నంద్యాల(న్యూటౌన్): జిల్లా ప్రభుత్వాసుపత్రి, మెడికల్ కళాశాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవెంకట్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐటీయూ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, మెడికల్ కళాశాలలో, సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో నాయకులు ప్రసాద్, పద్మ, చెన్నయ్య, బాలకయ్య, ఆది, సుమలత, గురుశేఖర్ పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామికి విశేషపూజలు



శ్రీశైలంటెంపుల్: శ్రీశైలదేవస్థానం ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన దత్తాత్రేయస్వామికి గురువారం దేవస్థానం అధికారులు, అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

పొలాల్లో పాద ముద్రల కలకలం


పొలంలోని పాదముద్రలను పరిశీలిస్తున్న ఆత్మకూరు ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామ సమీపంలోని మొక్కజొన్న పొలాల్లో కొన్ని పాద ముద్రలు గురువారం కలకలం రేపాయి. ఎదురుపాడు గ్రామానికి చెందిన రైతు చంద్రగౌడ్ మొక్కజొన్న పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లాడు. పొలంలో పులి పాద ముద్రలు ఉన్నాయంటూ సమీపంలోని రైతుల దృష్టికి, ఆ తర్వాత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆత్మకూరు ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్ ఘటనా స్థలానికి చేరుకొని డ్రోన్ కెమెరాలతో పాదముద్రల కోసం గాలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాదముద్రలను చూసి రైతులు ఆందోళన పడొద్దన్నారు. అవి పులి పాదముద్రలా? అడవి పిల్లి పాదముద్రలా? అనేది తేలాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 10 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని, 20 మంది సిబ్బందితో రాత్రి పొలాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నామని, రైతులు భయపడొద్దని భరోసా ఇచ్చారు.

మహానందిలో భక్తజన సందడి

మహానంది: శ్రావణమాసం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు ఉండటంతో మహానందిలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి కామేశ్వరీదేవి, మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.



దీఈఓ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న డీఈఓ సుధాకర్‌రెడ్డి, జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


రైల్వే స్టేషన్‌లో ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం


మున్సిపల్ సిబ్బందిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్

మువ్వన్నెల రెపరెపలు


కలెక్టర్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి


జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్‌రాణా


కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు

నంద్యాల(న్యూటౌన్)/అర్బన్/వ్యవసాయం/బొమ్మలసత్రం/సెంట్రల్: నియోజకవర్గంలో 78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు హాజరై జెండా వందన నిర్వహించారు. పోలీసులు, విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు నంద్యాల మండలం, గోస్పాడు మండలాలలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కలెక్టర్ కార్యాలయంలో..

పట్టణంలోని నూనెపల్లెలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం మనం నేడు జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైఖ్యతను చాటుతూ ఐకమత్యంతో ముందుకు సాగుదామన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో..

మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు కోర్టు ఆవరణంలో అంబేడ్కర్ చిత్రపటానికి, న్యాయదేవతకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధారాణి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్ రెడ్డి, రైల్వే జడ్జి మద్దిలేటి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రామచంద్రారావు, విజయశేఖర్‌రెడ్డి, భూపని వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు రోజు వారి అందిస్తున్న సేవలను గుర్తించి మున్సిపల్ సిబ్బందికి మెమొంటోలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా, కమిషనర్ నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం..

ఎన్నో నిర్బంధాలు, దమనకాండలకు ఓర్చి నాటి పెద్దలు సాధించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని దేశ పురోగతికి వినియోగించాలని ఆర్ఏఆర్ఎస్ సహ సంచాలకులు డాక్టర్ ఎం.జాన్సన్ పేర్కొన్నారు. గురువారం ఆర్ఏఆర్ఎస్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఏడీఆర్ జాన్సన్ జెండా ఆవిష్కరించారు.

డ్వామా కార్యాలయంలో..

బొమ్మలసత్రంలోని డ్వామా కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పీడీ రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరించారు.

విద్యాశాఖ కార్యాలయంలో..

డీఈఓ కార్యాలయం ఎదుట డీఈఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయం ఎదుట బ్రహ్మంనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శశికళ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ చక్రధర్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

రైల్వే స్టేషన్‌లో..

నంద్యాల రైల్వే స్టేషన్ ప్రాంగణంలో స్టేషన్ మాస్టర్ దొరస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.


గురురాజ పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ దస్తగిరిరెడ్డి


దివ్యాంగుల కార్యాలయంలో జెండాను ఎగుర వేస్తున్న డాక్టర్ రవికృష్ణ


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శశికళ


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య


టెక్కె మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న రిటైర్డు ఉపాధ్యాయుడు దేవిడ్


బీజేపీ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న బీజేపీ నాయకులు

జిల్లా హౌసింగ్ పీడీ కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా హౌసింగ్ పీడీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గ్రంథాలయంలో..

పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్‌చార్జ్ శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఆర్టీసీ జిల్లా కార్యాలయంలో..

ఆర్టీసీ జిల్లా కార్యాలయంలో ఆర్ఎం రజియా సుల్తానా, డిపో ఆవరణంలో గంగాధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గురురాజ పాఠశాలలో..

గురురాజ పాఠశాలలో గురురాజ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు చేపట్టిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

బీజేపీ కార్యాలయంలో..

స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు జాతీయ జెండాను ఎగురవేశారు.

దివ్యాంగుల సంక్షేమ కార్యాలయంలో..

దివ్యాంగుల సంక్షేమ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, చలపతి,మధు, రమణ పాల్గొన్నారు.

నంద్యాల మండలంలో..

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ప్రియదర్శిని, డీటీ రామచంద్రారావు, ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలలయంలో ఎంపీడీఓ సుగుణశ్రీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పలు పాఠశాలలు, సచివాలయాల్లో జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. విద్యుత్ కార్యాలయంలో ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈ, ఏఈలు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఐసీడీఎస్‌లో సీడీపీఓ చంద్రకళ, సూపర్‌వైజర్లు జెండాను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, నాయకులు ఊకొట్టు వాసు, ఎస్‌వైడీ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

నంది విజ్ఞాన కేంద్రంలో..

పట్టణంలోని నంది విజ్ఞాన కేంద్రంలో ఏకే గోపాల భవన్ వద్ద కన్వీనర్ నాగరాజు, రామరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ చిరంజీవి, ఎస్ఐ నగీన



చాగలమర్రి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న స్టేట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.బాబులాల్

ఆళ్లగడ్డ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నియోజవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ సరిహద్దులో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ చిరంజీవి జెండా ఆవిష్కరించారు.

ఉయ్యాలవాడలో..

ఉయ్యాలవాడ : స్వాతంత్ర్య దినోవత్సాన్ని పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులురెడ్డి, మండల పరిషత్ కార్యాలయలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మిదేవి జాతీయజెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఏపీఓ రవిప్రకాష్‌లు కొబ్బరిమొక్కలు నాటారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థుల తల్లిదండ్రులకు బుడ్డా రామక్రిష్ణారెడ్డి జ్ఞాపకార్థకంగా ఆయన సతీమణి బుడ్డా సుబ్బలక్ష్మమ్మ రూ. 25 వేలు నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. 7వ తరగతిలో ప్రతిభ కనబరచిన 5 మంది విద్యార్థులకు విశ్రాంత పంచాయతీ రాజ్ ఉద్యోగి మహబూబ్ బాషా రూ. 5,200లు నగదు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు

రుద్రవరం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో గురువారం మువ్వన్నెల జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు మల్లికార్జునరావు, మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, అటవీ కార్యాలయం వద్ద సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజర్ శ్రీపతినాయుడు జెండాను ఎగుర వేశారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గంధం రాఘవరెడ్డి చదువులో ప్రతిభ కనపరచిన ఇరువురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అలాగే స్థానిక కెనరా బ్యాంకు వారు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా జ్యోతి పథకం కింద ఎస్సీ,ఎస్టీ విద్యార్థినులు ఆరుగురికి రూ.24వేల నగదును స్కాలర్‌షిప్‌ను అందజేశారు. ఏపీ మోడల్ పాఠశాలలో దాత ప్రసాదు సహకారంలో ఆటల పోటీల్లో ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు అందజేశారు.

శిరివెళ్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాయక్ వసీం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పకుమారి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చిన్న పీరయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు సాలమ్మ, కేడీసీసీ బ్రాంచిలో మేనేజర్ రేణుక, యర్రగుంట్ల డిగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాళ్లు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు పతాకాలను ఎగరవేశారు. పంచాయతీ కార్మికులకు సన్మానించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో కెనారా బ్యాంక్ వారు విద్యా జ్యోతి కింద ఆరుగురు ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందచేశారు. కార్యక్రమాలలో ఎంపీడీఏ సుబ్రమణ్యం, మాజీ జెడ్పీటీసీలు నజీర్, యామా గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.


దొర్నిపాడు ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చాగలమర్రి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో షేక్.బాబులాల్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు డీటీ విజయ్ కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రమణయ్య, చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తోలసమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పి.అంజలి, చక్రం కాంప్లెక్స్ వద్ద స్వర్ణకారుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఈ అమిర్‌బాషా, ఆయా గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పాల్‌రాజారావు ఆధ్వర్యంలో బర్డ్స్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, బర్డ్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ఆళ్లగడ్డలో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి


ఉయ్యాలవాడలో కొబ్బరిమొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ పుణ్యలక్ష్మిదేవి


రుద్రవరం అటవీ కార్యాలయంలో జెండా వందనం


శిరివెళ్లలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వసీం


ఉయ్యాలవాడ పాఠశాలలో రూ.25వేల నగదు పురస్కారాన్ని అందజేస్తున్న బుడ్డా సుబ్బలక్ష్మమ్మ


అమ్మిరెడ్డినగరంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ మాధవీ దంపతులు


చాగలమర్రి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వీరభద్రుడు


రుద్రవరం ఉన్నత పాఠశాలలో నగదు బహుమతి అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దొర్నిపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతలారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సుభద్ర, ఎస్ఐ సురేష్, ఎఎస్ఐలు మౌలాలి, ప్రతాప్‌రెడ్డి, దొర్నిపాడు, గుండుపాపల సహకార సంఘాల్లో సీఈఓలు హర్షవర్ధన్, సుబ్బారావులు జెండాలను ఎగురవేశారు. అమ్మిరెడ్డినగరంలో సర్పంచి లక్కుమాధవీ, వైఎస్సార్‌సీపీ మండలవైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎడారి ఓడ.. బతుకు బాట!

దొర్నిపాడు: పొట్టకూటి కోసం నెల్లూరుకు చెందిన శీను, మున్ని వందల కిలోమీటర్లు నడక సాగిస్తున్నారు. ఏడారి ఓడైన ఒంటెను ఊరూరా తిప్పుతూ ఇంటింటికీ తిరిగి వారిచ్చే తిండిగింజలు, డబ్బులు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో వారు గురువారం మండంలోని పలు గ్రామాల్లో తిరిగారు. మండుటెండల్లో ఎడారి ఓడలతో కలిసి నడక కొనసాగిస్తూ వస్తున్నారు. దారి వెంట ఒంటెలకు చెట్ల ఆకులను ఆహారంగా తినిపించుకుంటూ ఊరురా తిరుగుతామని చెబుతున్నారు.


మండుటెండల్లో ఒంటెలతో కలిసి నడుస్తున్న దృశ్యం

కల్యాణం.. కమనీయం

నంద్యాల(న్యూటౌన్): మండలంలోని పోలూరు గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి దేవస్థానంలో గురువారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణం కమనీయంగా సాగింది. శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారి లీలా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు